ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

సంక్షిప్తి

ఐ.ఏ.ఎస్ – శ్రీ జె. శ్యామలరావు, ఐ.ఏ.ఎస్.(1997) – ప్రైవేటు వ్యవహారాల పై Ex- ఇండియ ఆర్జిత సెలవు మంజూరు - ఉత్తర్వులు – జారీ.

సాదారణ పరిపాలన (అతి గోపనీయం .ఏ) శాఖ

జీ.ఓ.ఆర్.టి సంఖ్య:817 తేది:10-04-2019

పరిశీలించండి:

శ్రీ జె. శ్యామలరావు, ఐ.ఏ.ఎస్.(1997), కమిషనరు వాణిజ్య పన్నుల శాఖ, వారి లేఖ తేది:01.04.2019.

***

ఉత్తర్వులు :-

పై సూచికలో నివేదించిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, అఖిల భారత సర్వీసులు (సెలవు) నియమాలు, 1955, ప్రకారము, శ్రీ జె. శ్యామలరావు, ఐ.ఏ.ఎస్.(1997), కమిషనరు, వాణిజ్య పన్నుల శాఖ వారికి, వ్యక్తిగత వ్యవహారాల పై న్యూ జెర్సీ, యు.ఎస్.ఎ దేశం వెళ్ళుటకు, 33 రోజుల Ex- ఇండియ ఆర్జిత సెలవును తేది.13.05.2019 నుండి తేది.14.06.2019 వరకు మంజూరు చేయడమైనది మరియు ముందరి, కాలము నాటి సాధారణ సెలవులను తేది 11.05.2019, 12.05.2019, నాడు మరియు తరువాతి కాలము నాటి సాధారణ సెలవులను 15.06.2019 & 16.06.2019 నాడు వినియోగించు కొనుటకు గాను అనుమతించడమైనది. పై సెలవు కాలంలో సదరు అధికారి భారత దేశము ను వదిలి వెళ్ళుటకు గాను అనుమతించడమైనది.

2. F.R.26 (b) (II) ప్రకారం, శ్రీ జె. శ్యామలరావు,ఐ.ఏ.ఎస్.(1997), ను ప్రస్తుత వేతనం నందు కొనసాగిస్తూ అతను సెలవులో వెళుతున్నారని ధృవీకరించబడినది.

3. న్యూ జెర్సీ, యు.ఎస్.ఎ దేశం వెళ్ళుటకు అయ్యే ఖర్చును, శ్రీ జె. శ్యామలరావు,ఐ.ఏ.ఎస్.(1997), వారి వ్యక్తిగత పొదుపు మొత్తము నుండి స్వంతముగా భరించునను విషయమును నమోదుచేయడమైనది. పై పర్యటనకు సంభందించి దగ్గరి బంధువుల నుండి తప్ప ఏ విదేశీ ప్రభుత్వము నుండి కాని /ప్రైవేటు సంస్థ నుంచి కాని ఎటువంటి ఆతిధ్యమును స్వీకరించరాదు.

4. పై సెలవు కాలము నందు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ (వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ & స్టాంపులు) శాఖ వారు, కమిషనరు, వాణిజ్య పన్నుల శాఖ పదవికి తగిన ఇంచార్జ్ ఏర్పాట్లు చేయుదురు.

5. సెలవు నుండి తిరిగి వచ్చిన తరువాత, శ్రీ జె. శ్యామలరావు, ఐ.ఏ.ఎస్.(1997), వారిని మరల కమిషనరు, వాణిజ్య పన్నుల శాఖ గా నియమించడమైనది.

(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ వారి ఆదేశములమేరకు మరియు వారి పేరు మీదుగా జారిచేయడమైనది)

ఎల్.వి. సుబ్రహ్మణ్యం

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

ప్రతి:-

శ్రీ జె. శ్యామలరావు , ఐ.ఏ.ఎస్.(1997), కమిషనరు వాణిజ్య పన్నుల శాఖ వారికి.

ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, రెవిన్యూ (వాణిజ్య పన్నులు, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ & స్టాంపులు) శాఖ వారికి.

చెల్లింపులు మరియు ఖాతాల అధికారి, ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ.

(త్రిప్పి చూడుడు)

నకలు ప్రతి:

రెవిన్యూ (సి.టి, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్ & స్టాంపులు) శాఖ.

ప్రధాన గణకుడు (A & E), ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి / ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ) వారల వ్యక్తిగత కార్యదర్శులు

విడి ప్రతి / స్టాక్ ఫైల్.

// ఉత్తర్వులమేరకు జారి చేయడమైనది //

విభాగాధికారి (అతి గోపనీయ)